Sl.no. Q.P.: 197

Unique Paper Code: 208165

Name of the Course: I B.A (Programme) / Telugu (B)

Name of the Paper: Functional Grammar & Language Skills

Semester: 1st Semester

Duration: 3Hours

Maximum Marks:75

Instructions for the Candidates: Write your Roll No. on the top immediately on receipt of this QuestionPaper.

1. వాక్యమును నిర్వచించి వాక్యభేదాలను తెలియజేయండి.

లేదా

నామవాచకములు ఎట్లేర్పడుతున్నవో వివరించండి. 15

2. తెలుగు ప్రత్యయములు ఎన్ని రీతులలో ఉన్నవో వివరించండి.

లేదా

అసమాపక క్రియలను గూర్చి వ్రాయండి. 15

3. **మూడింటిని** వివరించండి:

| | | | |
|---|---|---|---|
| (i) | ప్రాతిపదికము | (iv) | తృతీయా విభక్తి |
| (ii) | ఉత్తమ పురుషము | (v) | శబ్దపల్లవము |
| (iii) | తద్ధితము | (vi) | ప్రతిపదోక్త అవ్యయములు |

3X5 = 15

4. గ్రామంలో గ్రంథాలయం ఆవశ్యకతను తెలియజేస్తూ జిల్లా గ్రంథాలయాధికారికి లేఖను వ్రాయండి.

లేదా

అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పంపమని కోరుతూ పారిశ్రామిక సంస్థకు లేఖ వ్రాయండి. 10

5. **రెండింటికి** పర్యాయపదాలను వ్రాయండి:

| | | | |
|---|---|---|---|
| (i) | వృక్షము | (iii) | ఆకాశము |
| (ii) | శివుడు | (iv) | పట్టణము |

2X2½ = 5

6. **రెండింటికి** వ్యతిరేకపదాలను వ్రాయండి:

| | | | |
|---|---|---|---|
| (i) | సజీవము | (iii) | భయము |
| (ii) | నీతి | (iv) | జయము |

2X2½ = 5

P.T.O

7. ఈ క్రింది విషయాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

విద్యానగరం ఆనాడు చాలా జనసమ్మర్దమైన పట్టణం. నగరంలోని ప్రజాసముదాయం ముప్పై లక్షలకు మించి ఉండేది. విద్యానగరం నుంచి గోవాకు వెళ్ళే దారులు అన్ని కాలాల్లోనూ జనాలతో, బండ్లతో కిటకిటలాడేవి. విదేశీ వ్యాపారులు ఖరీదైన పట్టుబట్టలు, గుర్రాలను ఇక్కడకు తెచ్చి, ఇక్కడ నుండి రత్నాలు, ముత్యాలు, బంగారు మొదలైనవాటిని కొనుగోలు చేసేవారు. గోవానుండి ముఖ్యంగా బుడతకీచువారు గుర్రాలను పంపేవారు. వాటిని పోర్చుగీసు, పర్షియా, అరేబియాల నుంచి తెచ్చేవారు. వాటి కొనుగోలులో బహుమనీ సుల్తాన్లకు, కుంతల రాజులకు మధ్య పోటీ ఉండేది. ప్రతిరోజు విద్యానగరానికి వచ్చిపోయే బండ్లు రెండువేలు. ఇవి చెల్లించే సుంకమే రోజుకు లెక్కలేనంత. విజయనగర రాజులు 'వాలి బండారము' దగ్గర, పంపాసరస్సుకు దగ్గరగావున్న కొండల్లో భూ గృహాలను కట్టి ధనాన్ని అందులో దాచేవారని ప్రతీతి. నాడు సాయంకాల సమయంలో రత్నాలు, ముత్యాలు మొదలైనవి కుప్పలుపోసి అమ్మేవారు. విజయనగర భాగ్యదినాలలో బోగంవారి ఉరవడి ఎక్కువగా ఉండేది. ఆ సమాజంలో బోగం వారు గౌరవమర్యాదలు కలిగి ఉన్నారు. దేవరాయల కాలంనాటికి దాదాపు ఇరవైవేలకు పైగా బోగం వారున్నారు. వారి వృత్తి ద్వారా వచ్చే పన్నుతో దాదాపు పన్నెండు వేలమంది దళారులకు జీతభత్యాలు లభిస్తుండేవి.

ప్రశ్నలు:

1. విజయనగర రాజులు ధనాన్ని ఎక్కడ దాచేవారు?
2. బుడతకీచులు గుర్రాలను ఎక్కడనుంచి తెచ్చేవారు?
3. విద్యానగరంలో విదేశీయుల ముఖ్యవ్యాపారం ఏమిటి?
4. విజయనగర రాజులకు, బహుమనీ సుల్తాన్లకు ఏవిషయంలో పోటీ ఉండేది?
5. పై అంశానికి ఒక మంచి శీర్షికను సూచించండి.

5x2=10